# వేములు పూసె వేములు కాసె ఓ మామిడి

వేములు పూసె వేములు కాసె ఓ మామిడి

వేముల పళ్ళు పక్షులు మేసె ఓ మామిడి

పక్షులన్ని గంగ చేరె ఓ మామిడి

గంగా చేరి నీరు తాగె ఓ మామిడి

నీరు తాగి ఒడ్డుకెక్కె ఓ మామిడి

ఒడ్డునున్న బొడ్డూమల్లె ఓ మామిడి

కోసిపెట్ట ఎవరు లేరు ఓ మామిడి

కోసిపెట్టు కృష్ణమూరితి ఓ మామిడి

పంచిపెట్ట ఎవరు లేరు ఓ మామిడి

పంచిపెట్టు శ్రీలక్ష్మి ఓ మామిడి